


## నాణ్యత కొరవడితే చర్యలు

కెజిబివి ఆకస్మిక తనిఖీ

కాంపౌండ్ వాల్‌కు అంచనాలు సిద్ధం చేయాలి

కలెక్టర్ విజయేందిర బోయి

2

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 23 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


# భీమ్‌గల్‌లో ఇసుక దందా



అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

కప్పలవాగు నుంచి నిరంతర అక్రమ తవ్వకాలు

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి : అక్రమ ఇసుక దందాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఇసుక మాఫియా రాజ్యమేలుతుంది. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని బడా భీమ్‌గల్ పరిధిలోని కప్పలవాగు నుంచి పగలు రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా అక్రమంగా ఇసుకను తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతిరోజూ సుమారు 50 నుండి 100 సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక ఆర్మూర్ పట్టణానికి చేరుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ తవ్వకాలు తరలింపులపై స్థానికులు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి నుంచి స్పందన కరువవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేవలం నామమాత్రపు తనిఖీలు చేసి ఇసుక మాఫియాను వదిలివేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సోమవారం ఉదయం బడా భీమ్‌గల్, గాంధీ నగర్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానికులు పట్టుకున్నప్పటికీ, వాటిని కూడా అధికారులు వదిలివేశారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు ..మిగతా 2లో


## చదువుకుంటేనే భవిష్యత్తు

అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

రామన్నపేట జడ్పీ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

విధుల్లో నిర్లక్ష్యం చేసిన ఇద్దరిపై సస్పెన్షన్ వేటు

కలెక్టర్ హనుమంతరావు



రామన్నపేట, అక్షిత ప్రతినిధి : అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండేన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా స్కూల్ కి రాని రికార్డ్ అసిస్టెంట్ కె.చక్రపాణి, ఆఫీస్ సబార్డినేటర్ కోటేశ్వరును సస్పెండ్ ..మిగతా 2లో

పండుగలా వజ్రోత్సవాల

## వెలుగు రేఖలు

రామచంద్రపురం పాఠశాలలో 75వ వజ్రోత్సవ వేడుకలు

వజ్రోత్సవ వేడుకలకు సిద్ధమైన జడ్పీ ఉన్నత పాఠశాల

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులను చేసిన రామచంద్రపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలకు సిద్ధమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే ఈ సర్కారు బడి ఊపిరిపోసుకుంది. విద్యార్థులను చిన్నతనం నుంచి ప్రభావితం చేసేవి గుడి, బడి, ఇల్లు ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## భీమ్‌గల్‌లో ఇసుక దందా



మొదటి పేజీ తరువాయి...
చేసినా అక్రమ ఇసుక తవ్వకాలకు తరలింపులకు అడ్డుకట్ట వేయకపోవడంతో అధికారులు, ఇసుక మాఫియా మధ్య కుమ్మక్కు ఉందనే బలమైన అనుమానాలను గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సహజ వనరులు దోపిడీకి గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, అక్రమ ఇసుక తవ్వకాలు,తరలింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇసుక మాఫియాను నియంత్రించాలని బడా భీమ్‌గల్ పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## చదువుకుంటేనే భవిష్యత్తు



మొదటి పేజీ తరువాయి...
చేయాల్సిందిగా డీఈఓను ఆదేశించారు. రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో విద్యార్థులకి కలెక్టర్ గణిత పాఠాలు బోధించారు. విద్యార్థులందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. మీరు బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటే మన జిల్లాకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ రోజు పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఎందుకు రాలేదు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరు కూడా స్కూల్ రాకుండా ఉండకూడదన్నారు. అనంతరం మునిపంపుల, దుబ్బాక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే సూచనలు ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ లాల్ బహదూర్ ఉన్నారు.

## కేంద్రాల్లోనే రైతులకు మద్దతు

### మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం



నిజామాబాద్, అక్షిత ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల కేంద్రంలో బుధవారం రోజున మొక్కజొన్న, వరి కొనుకోలు కేంద్రాలను వేల్పూర్ మండల వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, డైరెక్టర్ చందా రవి, పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్,డైరెక్టర్ లు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని వారు కోరారు. దళారుల్లో నమ్మి మోసపోకుండా ఉండేందుకే, ప్రభుత్వం అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మొక్కజొన్న పంట క్వింటాల్కు 2,400, వరి ధాన్యానికి ఏ గ్రేడ్, క్వింటాలుకు 2,389 రూపాయలు, బి. గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2,369 రూపాయలు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించింది అన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల మండల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత కొరవడితే చర్యలు

### కెజిబివి ఆకస్మిక తనిఖీ

### కాంపౌండ్ వాల్‌కు అంచనాలు సిద్ధం చేయాలి

### కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : దేవరకద్ర మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు.



.10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు మెనూ,ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు

ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా , నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలని

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా వజ్రోత్సవాల వెలుగు రేఖలు

మొదటి పేజీ తరువాయి...
అని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నవంబర్ నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. నవంబర్ నెలలో పాఠశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయిలో పచ్చదనం







పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆధునికరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# నరసయ్య కుటుంబానికి అండగా ఉంటాం

### ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి

నిజామాబాద్, అక్షిత ప్రతినిధి : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని మెండోరా మండల కేంద్రానికి చెందిన 1991 లో బాంబ్ బ్లాస్ట్ లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఒడినాల నరసయ్య కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పోలీసులు అండగా ఉంటారని ఆర్మూర్ సబ్ డివిజన్ ఏసిపి. వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ రూరల్ శ్రీధర్ రెడ్డి, మెండోరా ఎస్సై, సుహాసినిలు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మెండోరా మండలంలో విధి నిర్వహణలో మృతి చెందిన ఒడినాల నరసయ్య కుటుంబాన్ని సందర్శించి, అమరుడైన నరసయ్య



చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి బాగోగులు, ఆర్థిక పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. 1989లో శివుని కానిస్టేబుల్ గా ఎన్నికై డిచ్పల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నపుడు నరసయ్య కానిస్టేబుల్ బాంబ్ బ్లాస్టింగ్ లో అమరుడయ్యాని ఆర్మూర్ డివిజన్ పోలీసులు తెలిపారు. అమరుడైన నరసయ్య కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలి

**పండించిన ధాన్యాన్ని, గింజ కూడా వదలకుండా దాన్యం కొనుగోలు సాఫీగా జరగాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**రామన్నపేట అక్షిత ప్రతినిధి** రైతుల పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా దాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రామన్నపేట మండలం దుబ్బాక గ్రామంలో ఎఫ్ పి ఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని. వచ్చిన ధాన్యం కుప్పలు అన్నింటినీ తేమ శాతం చెక్ చేయడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు.. తేమ శాతం వచ్చిన ధాన్యం క కుప్పలను ఎప్పటికపుడు తూకం వేసి లారీ లో లోడ్ చేసి సంబంధిత మిల్లుల కు పంపించాలి అన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు . ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలి న్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ కు గురైన జుంజునూరుకు న్యాయం చేయాలని గళమెత్తి నిరసన.?

**ఆందోళన విరమింపజేసిన వేంసూరు ఎస్సై కవిత**

**సత్తుపల్లి,అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని దుద్దుపూడి గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ జుంజునూరు వెంకటేశ్వర రావుకు పంట చేల వద్ద కరెంటు లైన్ ఎల్.సి.తీసు కొని మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ సరఫరా అయి సుమారు12 రోజుల క్రితం విద్యుత్ఘాతానికి గురైన విషయం పాఠకులకు విదితమే.కరెంట్ షాక్ కు గురైన వెంకటేశ్వరరావు కు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం సత్తుపల్లి విద్యుత్ శాఖ ఏ.డి.వైద్యం కోసం డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం మధ్యాహ్నం గ్రామస్థులు మరియు లింగపాలెం,అడసర్లపాడు,కుంచపర్తి,కందుకూరు గ్రామాలకు చెందిన కొందరు దళితులు గళ మెత్తారు.మర్లపాడు గ్రామంలో గల వేంసూరు



అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట జోరు వానలో తడుస్తూ రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు.భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం తెలుసుకున్న వేంసూరు పోలీసులు వెంటనే ఆందోళన చేస్తున్న చోటుకు వచ్చి ఎస్ఐ కవిత మరియు సిబ్బంది చొరవ చేసుకుని రాస్తారోకో



ను విరమింప చేశారు.బుధవారం విద్యుత్ అధికారులను పిల్పిస్తామని సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి సుధీర్,గౌడెలి మోహన్,కనకపూడి రవి, కోటమర్తి బాలస్వామి, జంజునూరు మల్లయ్య ,రవి,రామకృష్ణ, నేరెళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 15వ పోలీస్ బెటాలియన్‌లో రక్తదాన కార్యక్రమము

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం బి.గంగారం గ్రామంలో 22-10-25 వ తేదీ బుధవారం రోజు 15 వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే-2025 దినోత్సవాలను పురస్కరించుకుని బెటాలియన్ లో రక్తదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయటం జరిగినది. అనంతరం ముఖ్య అతిథి గా విచ్చేసిన 15 వ బెటాలియన్ కమాండెంట్ యన్. పెదబాబు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, రక్తదానం చేయటం వలన ఎందరివో ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు. రక్తదానం చేయటం వలన ఆరోగ్యం బాగుంటుందని మరియు



సమాజంలోని ఎందరో అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి, డబ్బులు పెట్టి రక్తం కొనలేని పేద రోగులకు సహాయం చేసినవారు అవుతారని వివరించారు.అందుకే రక్త దానం ప్రాణ దానం అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వ



బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ.అంజయ్య, డాక్టర్ అవినాష్ 15 వ బెటాలియన్ యూనిట్ డాక్టర్/పిహెచ్ సి గంగారం, డాక్టర్ ఆకాష్ పిహెచ్ సి సత్తుపల్లి ,వారి సిబ్బంది బెటాలియన్ అధికారులు ,పోలీసులు ఈ రక్తదాన కార్యక్రమములో పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తండ్రిని చంపిన కొడుకు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మద్యం మత్తులో గొడవపడి తండ్రిని కన్న కొడుకు హత్య చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్ తన కొడుకు షేక్ సాతక్ అతని స్నేహి తుడు రాజు తో కలిసి ప్రజయ్ వాటర్ ప్లాంట్ వద్ద మంగళ వారం రాత్రి మద్యం సేవించి మద్యం మత్తులు లో తండ్రి కొడుకు గొడవ పడడంతో మద్యం మత్తులో కొడుకు షేక్ సాతక్ బండ రాయి తో తండ్రిని దారుణంగా కొట్టి హత్య చేశాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కొడుకు తో పాటు స్నేహితుడు రాజు ను అదుపులోకి తీసుకొని విచారి స్తున్నారు. హత్య గల కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** ధాన్యము కొనుగోలులో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. రైతులు పండించిన ధానాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు.నేటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని. అందులో ఎన్ని ధాన్యం కుప్పలు తేమ శాతం వచ్చాయి, ఎన్ని కుప్పలు తూకం వేశారు అని సిబ్బంది ని అడిగారు.తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రవాణా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పత్రిక కార్యాలయం మీద దాడికి యత్నం



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఒక తెలుగు దిన పత్రిక వరంగల్ యూనిట్ ఆఫీస్ మీద దాడికి యత్నించిన వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుమారుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ అనుచరులు. గత వారం రోజులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అతని కుమారుడు చేస్తున్న అక్రమాలపై వరుస కథనాలు ప్రచురిస్తున్న ఆ పత్రిక కార్యాలయం పైకి దాడికి యత్నించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

## మెగా జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ.




**నడిగూడెం, అక్షిత న్యూస్:** నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ప్రధాన ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఈ నెల 25 హుజూర్ నగర్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు ప్రత్యేక చొరవతో 150 కంపెనీల సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నందున నిరుద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్ఐ జి. అజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఖమ్మం జిల్లా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ఫోరం సభ్యుల పర్యటన



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో కాకర్లపల్లి మెగా ఫర్నిచర్ షోరూంలో వస్తువుల క్వాలిటీ, వినియోగదారునికి పాత రేటు జిఎస్టి మారిన తర్వాత కొత్త రేటు పరిశీలించారు ఖమ్మం డిస్ట్రిక్ట్ వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డిప్యూటీ చైర్మన్ కంటే శేఖర్ గౌడ్, డైరెక్టర్ సురేష్. పలురకాల వస్తువుల పాత రేట్లు మరియు జిఎస్టీ తగ్గించిన తర్వాత వస్తువుల ధరలు ఎంత అనేది పరిశీలించడం జరిగింది.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిదర్శనమైన దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి , మత్స్య శాఖ క్రీడలు , యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు . డా□వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని, వారి అధికారిక నివాసంలో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడానికి చొరవ చూపి తీర్మానం ప్రవేశపెట్టి, ఆమోదించేలా ప్రక్రియ చేపట్టినందుకు గాను, దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఈ సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట మేరకు 42% రిజర్వేషన్ ఇచ్చి బలహీన వర్గాల అభ్యున్నతికి, వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, వారి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని గుర్తించి రాజకీయంతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని కృషి చేస్తుందని తెలిపారు. భేటీలో యువజన నాయకులు ములింటి లక్ష్మీనారాయణ, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృత అధ్యాపకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందుల్లో పార్ట్ టైం అధ్యాపకులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** కాకతీయ విశ్వవిద్యాలయంలో జువాలజీ డిపార్ట్మెంట్లో పార్ట్ టైం అధ్యాపకునిగా పనిచేసి జీతం చాలక కుటుంబం గడవడం ఇబ్బంది కావడంతో ప్రస్తుతం ఓ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న మెడుదుల తిరుపతి హఠాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ ఓ ప్రైవేట్ దావఖానాలో మరణించారు. ఈ విషయం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ తిరునహరి శేషు రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం పోరాడుతూ ఇటీవల రాజ్యాధికార పార్టీ స్థాపించిన తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన తీన్మార్ మల్లన్న తిరుపతి కుటుంబానికి 20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె బోయిన అశోక్, వరంగల్ జిల్లా కన్వీనర్ పెండల సంపత్, కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై, రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజీ, ఎంబీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ పాలడుగుల సురేందర్, బసనబోయిన సాంబయ్య, (ధర్మ) పాల్గొని తిరుపతి కుటుంబానికి భరోసానిచ్చి భవిష్యత్తులో వారి పిల్లల చదువులకు కుటుంబానికి మనోధైర్యం ఇచ్చేందుకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఎస్సార్ పాఠశాలలో చదువుతున్న కుమారునికి ప్రతి సంవత్సరం 20000 ఫీజులో రాయితీ ఇచ్చేందుకు పాఠశాల యాజమానులను ఒప్పించినట్లు డాక్టర్ శేషు తెలిపారు. రాజ్యాధికార పార్టీ తరఫున బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని బీసీలను ఆదుకునేందుకు ఎల్లవేళలా ముందుంటామని ప్రభుత్వాలు బీసీలను దోచుకోవడమే తప్ప సహాయం అందించడంలో సుముఖత వ్యక్తం చేయడం లేదని పార్టీ బాధ్యులు గుర్తు చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక ఉద్యోగ భద్రత లేక బీసీ ఉద్యోగులు పార్ట్ టైం ఉద్యోగులుగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని దీని పట్ల పోరాడుతామని బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని ఎవరు అధైర్య పడద్దని బీసీలను అదుపునెందుకు ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.

## విద్యార్థుల హక్కుల కోసం మహాత్మా గాంధీ యూనివర్సిటీ

### బిఆర్ఎస్వీ నేత వాడపల్లి నవీన్ హెల్ప్ డెస్క్



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్** మహాత్మాగాంధీ యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద పీజీ అడ్మిషన్ల కోసం విచ్చేసిన విద్యార్థుల సౌకర్యార్థం బిఆర్ఎస్వీ విభాగం నవీన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడమైందని విద్యార్థులకోసం సేవా తత్వంతో ముందుండి నిర్వహించారని అడ్మిషన్ ప్రక్రియలో విద్యార్థులకు మార్గదర్శనం చేయడం, సందేహాల నివృత్తి చేయడం, మరియు అవసరమైన సమాచారాన్ని అందించడం వంటి సేవలు ఈ హెల్ప్ డెస్క్ ద్వారా నిరంతరం అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి10 జిల్లాలో జిల్లాల నుండి యూనివర్సిటీలో అడుగు పెట్టిన విద్యార్థుల కోసం ఈ సేవను ఏర్పాటు చేయడం విద్యార్థి నాయకుడిగా గర్వకారణమన్నారు . ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటి విద్యార్థి నాయకులు నవీన్ మాట్లాడుతూ విద్యార్థులలో చైతన్యం నింపే సమయం వచ్చింది అని. విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానం కాదు సమాజం మార్పు వైపు నడిపే శక్తి అని పేర్కొన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా విద్యార్థుల్లో సహకార స్ఫూర్తి, సేవా తత్వం, నాయకత్వ గుణం పెంపొందించడమే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. మరింత సేవా తత్వంతో నూతన విద్యా సంస్కృతిని సృష్టిస్తూ, సమాజానికి ఆత్మవిశ్వాసాన్ని నింపే కొత్త తరహా ఉద్యమాన్ని విద్యార్థి సమాజం ప్రారంభించాలి ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల శక్తి ఒక దిశగా కదలాలి, విద్యార్థుల చైతన్యం సమాజాన్ని మార్చే శక్తిగా మారాలి అనేవారు పేర్కొన్నారు. విద్యార్థి సేవా కార్యక్రమం ద్వారా సమాజానికి నూతన ఆలోచనలను అందిస్తూ, విద్యార్థి లోకంలో బలమైన ఐక్యతా వాతావరణాన్ని నిర్మించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. విద్యార్థి ఉద్యమాలు సమాజ మార్పుకు మార్గదర్శకం కావాలి అని. ప్రతి విద్యార్థి చైతన్యవంతులుగా మారితే దేశం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బిఆర్ఎస్వీ నాయకులు కోటేశ్వర్ మహేష్ సంపత్ విజయ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతకు యోగా ధ్యానం అవశ్యం...

### క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ ఉద్బోధ



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** మెరుగైన ఏకాగ్రత, అంతర్గత సామరస్యం కోసం విద్యార్థులు, అధ్యాపకుల దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని అనుసంధానించడం అవసరమని ఐఐటీ మద్రాసు పూర్వ విద్యార్థి, క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం , హైదరా బాదులోని స్టూడెంట్ లైఫ్ సహకారంతో సాధన యోగా, ధ్యానం పరిచయ కార్యక్రమాన్ని బుధవారం రెండు సెషన్లుగా యోగా, ధ్యాన సంఘం నిర్వహించింది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మార్గదర్శక వీడియో సూచనల మద్దతుతో సద్గురు గురుకులం వద్ద శిక్షణ పొందిన శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12.00 నుంచి 1.00 గంట వరకు, సాయంత్రం 3.00 నుంచి 4.00 గంటల వరకు రెండు సెషన్లుగా జరిపారు. వ్యక్తిగత శ్రేయస్సు, వృత్తిపరమైన ప్రభావాన్ని పెంచడానికి యోగా, ధ్యానాన్ని శక్తివంతమైన అభ్యాసాలుగా పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

యోగా అనేది మనస్సు, శరీరం, శ్వాస ఏకం కావడానికి, అనుభవపూర్వంగా రావడానికి ఒక మార్గంగా శ్రీకాంత్ అభివర్ణించారు. యోగాలో సమతుల్యత మొదటి అడుగన్నారు. శ్వాస, మనస్సు మధ్య లోతైన సంబంధాన్ని ఎలుగెత్తి చాటారు. ముక్కు ద్వారా శ్వాసించడం ద్వారా శరీర శక్తి మార్గాలను శుద్ధిచేసి, ప్రశాంతపరిచే నాడీ శుద్ధి ప్రాణాయామాన్ని సదస్యులతో చేయించారు. సద్గురు రికార్డు చేసిన సూచనలను అనుసరించి ఏడు నిమిషాల పాటు ధ్యానాన్ని సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. వీరిలో చాలామంది ఇటువంటి అభ్యాస కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి సుముఖత వ్యక్తపరిచారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఎస్. వెంకటేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారా

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లి (టీడబ్ల్యూజెఎఫ్) అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్ బోట్ల స్వామిదాస్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన మీడియాను బెదిరించడం భయాందోళనకు గురి చేయడం రాజకీయ పార్టీలకు తగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్ బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్,సంయుక్త కార్యదర్శి భావాండ్లపెల్లి కిరణ్ కుమార్, కోశాధికారి సురేష్, రాంపల్లి శ్రీను, స్ఫూర్తి శ్రీను లు ఒక ప్రకటనలో ఖండించారు. మడికొండ లో ఉన్న నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయం పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుని పై అసత్య రాతలు రాస్తున్నారంటూ వారి అభిమానులు పత్రిక కార్యాలయం పై దాడికి దిగడం సరైన చర్య కాదని ప్రజాస్వామ్యంలో ఇంకా అనేక మార్గాల ద్వారా తమ నిరసన వ్యక్తం చేయవచ్చు కానీ కార్యాలయం పైన దాడి చేయడం అంటే మీడియా సమాజాన్ని కించపరిచినట్లేనని అన్నారు.

దాడిలో పాల్గొన్న వారిని పోలీసులు వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన పత్రికలు మీడియాను కాపాడవలసిన బాధ్యత చట్టంపై ఉన్నదని

ఈ సందర్భంగా గుర్తు చేశారు. తప్పు చేయకపోతే చట్టం ద్వారా న్యాయం ద్వారా దీనిని పరిష్కరించుకోవచ్చని ఇలా దాడులకు దిగడం వల్ల వారి వైఖరి ప్రజలకు అర్ధమవుతుందని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు అవకాశం ఉన్నంత మేరకు ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ గొంతులేని వారి గొంతుకై ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడుతున్న పత్రికలపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు.

# కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి బోనస్ పొందాలి

**చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.**



**నడిగూడెం, అక్షిత న్యూస్** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరతో పాటు కింటాకు 500రూ.ల బోనస్ పొందాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ రైతులను కోరారు. బుధవారం నడిగూడెం మండలంలోని నారాయణ పురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంభంపాటి సరిత,ఎంపీఓ విజయ కుమారి,ఏపిఎం దుర్గాప్రసాద్,సి సి శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి పృధ్వి,ఐకెపి నిర్వాకరాలు మంజుల,మాజీ సర్పంచి వీరారెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ప్రముఖ సంఘ సేవకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ జన్మదిన సందర్భంగా మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ లో ఆత్మీయుల, స్నేహితుల మధ్య జన్మ దిన వేడుకలు కోలాహలంగా ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రసాద్ ను శాలువాలతో సత్కరించి, ఆయనచే కేక్ కట్ చేయించి పూల బొకేలు అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో అబ్బూరి పరమేశ్వర రావు,వంకినేని రవి,భాష,యలమంచిలి సురేందర్, కొమ్మినేని రాంబాబు, శేఖర్ నాయుడు, శివకోటి, మూర్తి, సుబ్బారావు, సుదుగుంట్ల ప్రసాద్, సుదలగుంట్ల శ్రీనివాస్, లీల ప్రసాద్, శ్రీధర్, యెడ్లపల్లి నాగేశ్వరరావు, సాయి, ఎం ఆర్ కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, అబ్బూరి పెద్దబాబు, సుదులగుంట్ల శ్రీకాంత్, రాజేష్, పవన్, కమలాకర్ రెడ్డి, తులసి, చిన్న, వంశీ, రాము, మహేష్, పవన్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చైతన్య, బాలు, రవి, సింహాచలం, అభిజిత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని మరెన్నో ప్రజోపకరమైన విశిష్ట సేవలు ప్రజల కి ఆయన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాలి అని అభిలషించారు.

# రిటైర్మెంట్ డబ్బులు రాక మనోవేదనతో మృతి చెందిన వారికి నివాళి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్** ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు అందక బలవన్మరణం చెందిన విశ్రాంత ఉద్యోగులకు నివాళి ఘటించారు.బుధవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో కొవ్వత్తులు వెలిగించి మరణించిన వారి కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియచేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విశ్రాంత ఉద్యోగులకు బకాయిలు చెల్లించక పోవడంతో విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురౌతున్నారని అన్నారు.ఈ కారణంగా ఏళ్ళ తరబడి అవసరాలకు డబ్బులు అందక అనారోగ్యాలకు గురౌతున్న వారు,ఇళ్ళు వదిలి వెళుతున్న వారు, బలవన్మరణాలకు పాల్పడుతున్నవారు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం లోని21 చట్టం ప్రకారం ప్రతివ్యక్తి జీవించే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు.న్యాయస్థానాలు అనేక పర్యాయాలు విశ్రాంత ఉద్యోగులకు వెంటనే వారి ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్పులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కోర్టు తీర్పులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావులతో పాటు సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, బి.దాసు,నర్సయ్య, సాంబశివరెడ్డి, మల్లికార్జున రావు,జి.కృష్ణయ్య,ఎం.అప్పారావు,ఆంజనేయశాస్త్రి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ చొరవతో గుంతల పూడ్చివేత



**జహీరాబాద్, అక్షిత న్యూస్:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల పరిధిలోని కవేలి కోహిర్ రోడ్డుపై ఏర్పడిన ప్రమాదకర గుంతలు వాహనదారులకు ముప్పుగా మారాయి. కవేలి బ్యాంకును దాటి కొద్దిదూరంలో ఏర్పడిన లోతైన గుంత కారణంగా రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. స్థానికుల విజ్ఞప్తి మేరకు కోహిర్ ఎస్ఐ నరేష్ చొరవ చూపి జెసిబి సహాయంతో గుంతలను పూడ్చివేయించారు. రహదారి భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ వేగవంతమైన చర్యకు గ్రామస్థులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## పత్తి రైతులకు "కాపస్ కిసాన్" యాప్‌పై అవగాహన కార్యక్రమం



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి ,ఎ**సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని తమ్మారం , రేబల్లె ,శోభనాద్రిగూడెం ,పీక్లానాయక్ తండా గ్రామాలలో రైతులకు కేంద్ర ప్రభుత్వం పరిచయం చేసిన "కాపస్ కిసాన్" మొబైల్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది . ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమిలో పండించిన పత్తి పంటను సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా )లో విక్రయించాలంటే ముందుగా ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ చేసుకోవాలని రైతులు ఈ యాప్ ద్వారా పంట ఉత్పత్తి, స్లాట్ బుకింగ్ చేసిన తర్వాత రైతులు తమ సమయానికి అనుగుణంగా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి విక్రయించటం జరుగుతుందని, కౌలు రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే సిసిఐ లో అమ్ముకోవడానికి వీలు అవుతుందని,అలాగే యాప్‌లో ఉన్న విభాగం ద్వారా పత్తి నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, మార్గదర్శకాలు కూడా రైతులకు వివరించడం జరిగింది.మొబైల్ నెంబర్ ఆక్టీవేషన్ లో లేని వారివి అప్డేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి .సంధ్య ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ధర్నాను విజయవంతం చేద్దాం

### బీసీ,ఎస్సీ,ఎస్టీ జాక్ పిలుపు




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ,ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కొరకు అక్టోబర్ 24 న హైదరాబాద్ లో జరగబోయే ధర్నా కార్యక్రమం గురించి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుటకు 24వ న జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బాలరాజు గౌడ్ అన్ని బీసీ సంఘాల మద్దతుతో ఇందిరా పార్క్ వద్ద హైదరాబాద్ లో నిర్వహిస్తున్న భారీ ధర్నా కార్యక్రమానికి బీసీ లందరూ ఐక్యంగా పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచారు.ఈ ధర్నా కార్యక్రమంలో భవిష్యత్తు ప్రణాళిక మహా పోరాటాన్ని ప్రకటించనున్నందున బిసి, ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ ఇంచార్జ్ సాయిబాబా, బిసి కుల సంఘాల నాయకులు సురేష్ ముదిరాజ్, మాటేటి బాలకృష్ణ, కిరణ్ కుమార్,రవిరాజ్, మేకల సుమన్, సునీల్,రోడ్డ మురళీకృష్ణ, సిలువేరు మల్లికార్జున్, జన్ను కళ్యాణ్, దామెర శ్రావణ్ పాల్గొన్నారు.

# పోలీస్ జాగృతి కార్యక్రమాలతో

# ప్రజల్లో చైతన్యం రావాలి



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో** పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యుల తో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్భంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూడ నమ్మకాలు,షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళిక ను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హొంగార్డ్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల ముందు దుకాణాల అద్దె అన్యాక్రాంతం

### ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సముదాయం ఎదురుగా ప్రహరీ గోడకు ఆనుకొని నిర్మిస్తున్న రేకు డబ్బా కొట్లకు అద్దె ఎంతో అంతు పట్టడం లేదని పట్టణంలోని పలువురు ప్రజలు అంటున్నారు.అసలు ఇక్కడ డబ్బా కొట్లు ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలంటే ఆ అధికారికి ముడుపులు ఇవ్వాలని, ఎవరు అదనంగా ఇస్తే వారికే అవకాశం అని కొందరు యువకులు పట్టణంలో చర్చించుకుంటున్నారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకక చిరు వ్యాపారం చేసుకొని కుటుంబాన్ని పోషించుకుందాం అంటే మండల కార్యాలయం ఎదుట కొట్టు పెడదాం అంటే ఎంతో హై రికమండేషన్ చేయించి అధికారులకు ముడుపులు ఇస్తేనే అనుమతి ఇస్తాం అంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అసలు అద్దె ఏ ఖాతాలో జమ అవుతుందో ! మరి ఇక ఆ ఏడుకొండల వెంకన్నకే తెలియాలి.మరి సత్తుపల్లి పట్టణానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు,ఇతర పనులకు జిల్లా అధికారులు పలుమార్లు వస్తూనే వున్నారు.ప్రభుత్వ కార్యాలయం ముందు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా కొట్లు పెడుతూ ఉంటే వారికి కనిపించడం లేదా? లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా? ఉన్నతాధికారులకు పట్టదా ?నేనే మంత్రి నేనే రాజు అని వ్యవహరిస్తున్న ఆ అధికారిపై చర్యలు తీసుకుంటారా ?లేదా ?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.






సత్తుపల్లి పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ ఇన్ గేట్ ఔట్ గేట్ పరిసరాల్లో, కరెంట్ ఆఫీస్ ,పాత మున్సిపల్ ఆఫీస్ దుకాణ సముదాయాలు ఉన్న ప్రదేశాలలో రోడ్ సైడ్ ప్లాట్ ఫాం లు ఆక్రమించుకుని అద్దెలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.పాదచారులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు,పిల్లలు నడవడానికి ఏర్పాటు చేసిన ప్లాట్ ఫాం ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా ఇష్టంవచ్చినట్టు ప్లాట్ ఫాం లు ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నారు.ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.నిత్యం కూరగాయలు, సరుకులు, పాఠశాలలు,ఆసుపత్రులు దూరప్రయాణాల కోసం ప్రజలు సత్తుపల్లి పట్టణంలో ప్రధాన రోడ్డు మీదకు వస్తూ పోతూ ఉంటారు.అత్యధిక స్పీడుతో, టన్నుల కొద్దీ బరువైన వస్తువులను తీసుకుని వెళ్లే వాహనాలు ఎక్కడ తమను ఢీకొడతాయోననే భయంతో ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే వణికిపోతూ ఉన్నారు. ఇంట్లోనుండి బయటికి వెళ్ళిన మనిషి మళ్ళీ ఇంటికి తిరిగి వచ్చేవరకూ గ్యారంటీ లేని పరిస్థితిలో సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇటీవలి కాలంలో పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతి చెందారు మరికొందరు గాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏనుమాముల మార్కెట్ను సందర్శించిన

# యాస్మీన్ బాషా డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్



### రైతు ప్రయోజనాలు విస్తృత ప్రచారం ద్వారా సరళంగా ఉండేలా చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ కొనుగోళ్లలో భాగంగా యాస్మీన్ బాషా డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ తెలంగాణ ప్రభుత్వం, ప్రొక్యూర్మె ంట్ స్పెషల్ ఆఫీసర్గా ఉమ్మడి వరంగల్ జిల్లాకు నియమించారు.బుధవారం జి.సంధ్యారాణి అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), వెంకట్ రెడ్డి అడిషనల్ కలెక్టం (రెవెన్యూ) హన్మకొండ హన్మకొండ వరంగల్ జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏనుమాముల మార్కెట్ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పత్తి యార్డు రైతులు తీసుకవచ్చిన పత్తిలో నాణ్యత, తేమ శాతం ఎంత ఉంటుందని యార్డు పర్యవేక్షకుల ని అడిగి తెలుసుకోన్నారు.వెంకటసాయి ట్రేడర్స్ కు వచ్చిన రైతు వెంకటేశ్వర్లు నడికూడ, తో మాట్లాడి కనీస మద్దతు ధర పొందుటకు కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకొనుకుటకు ముందే కపాస్ కిసాన్ ఆప్ ద్వారా మీ ప్రాంత వ్యవసాయ అధికారి లేదా మార్కెట్ యార్డుల నందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు సంప్రదించి స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ నిర్ధారణ అయిన తదుపరి మాత్రమే విక్రయం కొరకు తీసుకొనిరాగలరని, తమ గ్రామ వ్యవసాయ అధికారుల వద్ద వంట వివరముల తో పాటు వారి యొక్క మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరని సంబంధిత రైతు ఇతర రైతులకు తగు సూచనలు తెలియజేసారు. మార్కెట్ కమిటి పరిధిలోగల శ్రీరాజ్ కాటన్ ఇండస్ట్రీస్ మిల్లును పరిశీలించి, మిల్లు యాజమాని కి కపాస్ కిసాన్ ఆపకు సంబందించిన ఫ్లెక్సీలు బ్యానర్లు రైతులకు కనబడే విధంగా ఏర్పాటు చేయగలరని తెలిపినారు. అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటి అధికారులకు నూతనముగా తీసుకవచ్చిన కపాస్ కిసాన్ ఆప్ నందు స్లాట్ బుకింగ్ నమోదుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుటకుగాను మార్కెట్ యార్డుల యందు మరికొన్ని ఫ్లెక్సీ బ్యాన్లు, గ్రామాల యందు టాం టాం, వాయిస్,విడియో రికార్డింగ్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించాటు.ఈ సందర్శనలో వి.పద్మావతి ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్ వరంగల్, కె. సురేఖ జిల్లా మార్కెటింగ్ అధికారి వరంగల్, అనురాధ డిఎవొ , రవీందర్ సింగ్ డి.ఎ.వొ హన్మకొండ, అనసూయ డి. హెచ్.ఎస్.ఒ హన్మకొండ, శ్రీనివాస రావు డి.హెచ్.ఎ.స్.ఒ, సంజీవరెడ్డి డి.సి.వొ హన్మకొండ, రాంరెడ్డి డి.ఆర్.డి.వొ వరంగల్, శ్రీనివాస్ రావు డి.ఆర్.డి.వొ హన్మకొండ. సివిల్ సప్లై అధికారుల, జి. అంజిత్ రావు కార్యదర్శి గ్రేడ్-2, జి. రాజేందర్ సహాయ కార్యదర్శి, కె. నాగ భూషణం, సిహెచ్.వీరారావు జిన్నింగ్ మిల్లుల యాజమానులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పత్రిక కార్యాలయం మీద దాడికి యత్నం

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఒక తెలుగు దిన పత్రిక వరంగల్ యూనిట్ ఆఫీస్ మీద దాడికి యత్నించిన వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుమారుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ అనుచరులు. గత వారం రోజులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అతని కుమారుడు చేస్తున్న అక్రమాలపై వరుస కథనాలు ప్రచురిస్తున్న ఆ పత్రిక కార్యాలయం పైకి దాడికి యత్నించిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు.



**భావ ప్రకటన స్వేచ్ఛపై దాడులు సరైనవి కావు**

బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి పత్రికా కార్యాలయల పై దాడులు అనైతిక చర్య మడికొండలోని నమస్తే తెలంగాణ దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా కమిటీ అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ ,ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, కోశాధికారి గోపాల కృష్ణ, ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కందుల శ్రీధర్ తో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్ బొట్ల స్వామి దాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, సంయుక్త కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, లు వేరు వేరు ప్రకటనల్లో ఖండించారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియా, పత్రిక విలేకరులపై బెదిరింపులకు దిగటం సరియైనవి కాదని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి తప్ప , బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగడం అప్రజస్వామికమన్నారు. పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ హైమావతి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ పరిశీలించారు . వైద్య సిబ్బంది సమయానికి వస్తున్నారా అని ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సరిపడినన్ని మందులు, ల్యాబ్ లో పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయుష్ కేంద్రంలో యునాని వైద్యం సేవలు పిఎచ్ సి పరిధిలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యునాని వైద్యురాలిని ఆదేశించారు. మధ్య వయస్సు, వృద్ధులకు యునాని వైద్యం చాలా శ్రేష్ఠమైనదని తెలిపారు. కలెక్టర్ తనకి కాలి మడమ నొప్పి వస్తుందని యునాని వైద్యురాలికి తెలపగా హబ్బే జోగ్రజ్ గోగుల్ మాత్రలు రోజు రెండు చొప్పున ఉదయం సాయంత్రం కొంచెం వేడి నీటితో వేసుకుంటే తగ్గుతుందని యునాని వైద్యురాలు కలెక్టర్ కి తెలిపారు

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



**దుబ్బాక అక్షిత ప్రతినిధి :** నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని దౌల్తాబాద్ మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ అన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా తిరుమలపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధప డుతూ హాస్పిటల్ లో సర్జరీ చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా బిల్లును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కరికే రాణి 17000 రు, నక్క శాంతమ్మ 7500రు, కరికి రాజమణి 12500రు, గొల్ల సత్తవా 29,000రు, బండారు బాలయ్య 22000రు, మొత్తం రూపాయలు 88000 రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తువరి యాదవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వికలాంగుల అధ్యక్షుడు నర్సింలు, శ్రీకాంత్, చంద్రయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 130 ,మంది విద్యార్థులు, పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ ఫంక్షన్, చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసులు నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి.ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి జరుగుతున్న సైబర్ నేరాల పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు మరియు సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి తదితర అంశాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ, కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐలు లక్ష్మారెడ్డి అభిలాష్ మరియు పోలీస్ సిబ్బంది

# శేరిలింగంపల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు..

**సదర్‌లోని దున్నపోతులకు స్వాగతం పలికిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి విలేజ్ హనుమాన్ టెంపుల్, లింగంపల్లి దర్గా, గంగారాం, రాయదుర్గం, మాదాపూర్ మరియు పలు సదర్ ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం అభిషేక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచిన కార్పొరేటర్. ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు ప్రేక్షకుల ను అలరించాయి.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని, దీనిని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు.



యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి, వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గద్దం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సాయి, కిరణ్ యాదవ్, సైదులు యాదవ్, సాయి, మల్లేష్ యాదవ్, ఆయా సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణిస్తున్న స్కూల్ బస్సులో అగ్ని ప్రమాదం.

**స్కూల్ బస్సులో విద్యార్థులు లేకపోవడంతో తప్పిన ప్రమాదం.**



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ప్రయాణిస్తున్న స్కూల్ బస్సులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది ఈసంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే లక్ష్మీగూడా వాంబే కాలనీ సమీపంలో నాదర్గుల్ కి చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సు లో క్షన్మత్తుగా చెలరేగిన మంటలు.బస్సు నడుస్తున్న సమయంలో ఇంజిన్ భాగం నుంచి పొగలు రావడం గమనించిన డ్రైవర్ హరి ప్రసాద్ వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డుపక్కకు నిలిపాడు .క్షణాల వ్యవధిలోనే బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది ... సంఘటన స్థలానికి చేరుకున్న చంద్రయాన్ గుట్ట అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు...ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో స్కూల్ విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.దీంతో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**తిరుమలగిరి తహసీల్దార్ హరి ప్రసాద్**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఈ నెల 25 న హుజు ర్నగర్ లో జరిగే జాబ్ మేళా ను వినియోగించు కోవాలని తిరుమలగిరి తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం లో యువజనులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజుర్నగర్ లో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సంజ్ సహకారంతో 150 ప్రైవేట్ సంస్థ ల తో 2000 నుండి 5000 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు తెల్పినరు. పదవ తరగతి పాస్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ పీజీ ఫార్మసీ చదివిన వారు 18 సం..నుండి 40 సంవత్సరాల వారు అర్హులు అని తెలిపినారు. 25 అక్టోబర్ రోజున పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ హుజూర్నగర్ లో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీటీ జాన్ మహమ్మద్, ఆర్ ఐ లు జార్జి రెడ్డి, సుజిత్ రెడ్డి , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగూడ కురుమ సంఘం వ్యవస్థాపకులు శ్రీ కుమారస్వామి 28వ వర్ధంతి.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ సర్కిల్ మైల ర్ దేవ్ పల్లి లక్ష్మీగూడ కురుమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,కీర్తిశేషులు 28వ వర్ధంతిని పురస్కరించుకొని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఆడికె కుమారస్వామి లక్ష్మీగూడా మహేశ్వరపల్లి కురుమ పొదుపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షు లు గారి 28వ వర్ధంతి సందర్భంగా శ్రీ కుమార్ స్వామి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోడుప్పల్ లోనే అమ్మ అనాధా శ్రమంలో పేద ప్రజలకు అన్నదానం చేయడం జరిగింది అలాగే లక్ష్మీగూడా లోని వివిధ ప్రాంతాల్లో ఆయన చిత్రపటా నికి పూలమాలలేసి నివాళులర్పించారు. పేద పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్ట్ చైర్మన్ ఆడికె మహేందర్. సెక్రెటరీ శ్రీమతి ఆడికె లావణ్య.ఆడికె కళావతి. బస్తి పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యాం కొనుగోళ్ళను పరిశీలించడం జరిగింది.

**ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి.**


**కొనుగోళ్ల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** హుస్నాబాద్ పట్టణం లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్ళ ను వేగవంతం చేసే విధంగా అధికారులు చూడాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుంది మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోళ్ళను ప్రారంబించి 15 రోజుల గడిచినాది కానీ కేవలం రెండు ఐదు వేల వందల కింటల్ మాత్రమే కొనుగోళ్ళు జరిగినావి మార్కెట్ యార్డ్ లో దాదాపు ఎనిమిది వేల కింటల్ వరకు ఉన్నాయి వాతావరణ శాఖ అధికారులు వర్షాలు పడే చూచనలు ఉన్నాయి చెప్పుతున్నారు కానీ రోజుకు ఎనిమిది వందలు కింటాలకు వరకు మాత్రమే బార్దాన్ సంచులు యిస్తున్నారు మార్కెట్ యార్డ్ ధాన్యం అంత నిండి ఉన్నాయి ఇప్పటికీ కూడ ఇంకా కొన్ని మిల్లులకు కొనుగోళ్ళకు ఆలాట్ మెంట్ రాలేదు అని సొసైటీ అధికారులు చెప్పుతున్నారు అదేవిధంగా కొనుగోళ్ళకు ఇచ్చిన బార్దర్ సంచులు మొత్తం రంధ్రాలు పడి ఉన్నాయి దానితో కంటాలు పెట్టినా తరువాత ధాన్యం సంచులు నుండి రాలి పోతే రైతులకు నష్టం వచ్చే పరిస్థితి ఉంది కనీసం ఇప్పటికైన నాణ్యమైన బార్దన్ రైతులకు అందించాలని కోరుతున్నాం మరియు పాడి క్లీనర్స్ రైతులకు సరి పడే విధంగా చూడాలని కోరుతున్నాము వర్షాలు వచ్చే పరిస్థితి ఉంటే యార్డ్ లో సరి పడే అన్ని తారీపిన్ కవర్స్ ఉంచాలని కోరుతున్నాము యార్డ్ లో రైతు ఎలాంటి ఇబ్బందులు లేకుంటే చూడాలి లేకుంటే రైతుల పక్షాన బి ఆర్ యస్ పోరాడుతుంది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్ బి ఆర్ యస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ మరియు రైతులు పాలుగోన్నారు.

## సత్తుపల్లి రాజీవ్ నగర్‌లో మైనర్ బాలుడి అదృశ్యం



**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీ 11వ నెంబర్ రోడ్ లో నివాసముండే గువ్వల సావిత్రి మనవడు గువ్వల రమణ, వయస్సు 15, 8 వ తరగతి విద్యార్థి గత నాలుగు రోజులుగా కనబడడం లేదని ఇంటికి రావడం లేదని పలుచోట్ల ఆరా తీసినా ఎటువంటి ఆచూకీ దొరకలేదు అని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో గువ్వల రమణ అమ్మమ్మ గువ్వల సావిత్రి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్లో నివాసం ఉంటున్న గువ్వల సావిత్రి వయస్సు 65, భర్త నాగేశ్వరరావు (లేట్) రోడ్ నెంబర్ 11, ఆమె కూతురు అల్లుడైన గువ్వల అరుణకుమారి సుజన్ రావు దంపతుల కుమారులు గువ్వల మహేష్ గువ్వల రమణ అనే ఇద్దరు పిల్లలు వారి చిన్నతనంలోనే తమ తల్లిదండ్రులను కోల్పోయి వారి అమ్మమ్మ గువ్వల సావిత్రి సంరక్షణలో చదువుకుంటున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రాజీవ్ కాలనీలో డీజే ఏర్పాటు చేసినారు. పండుగ ముగిసిన కొన్ని రోజుల తర్వాత గువ్వల సావిత్రమ్మ ఇంటికి డీజే కి చెందిన చారి మరియు మరి కొంతమంది వ్యక్తులు వచ్చి గువ్వల సావిత్రమ్మ చిన్న మనవడు డీజే బాక్సులు తెచ్చారు 9000 రూపాయలు ఇవ్వవలసి ఉందని తెలిపారు. మైనర్ బాలుడికి అతడి కుటుంబ సభ్యులను సంప్రదించకుండా డీజే బాక్స్ లు ఎలా ఇచ్చారు అని వారిని అడిగితే వారు వెళ్ళిపోయినారు.వారితోపాటు గువ్వల రమణ స్నేహితుడైన సాయి కూడా వెంట వచ్చినాడు ఇద్దరు కలిసి సంతకం పెడితేనే డీజే బాక్స్ లు ఇచ్చామని చారి మరియు అతనితో వచ్చిన వ్యక్తులు తెలిపినారు. డీజే బాక్సులు తెచ్చి ఇవ్వకపోతే హిజ్రాల వద్దకు తీసుకొని వెళ్లి ఇంజక్షన్ చేయించి ఎందుకు పనికిరానివాడిగా చేస్తామని బెదిరించారు. వాళ్లు బెదిరించిన తర్వాత నా మనవడు గువ్వల రమణ భయభ్రాంతులకు గురై గత నాలుగు రోజుల నుండి కనిపించకుండా పోయాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో గువ్వల సావిత్రి పేర్కొన్నారు.